భద్రాచలం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ సస్పెన్షన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భద్రాచలం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ రాజ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు గడల శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునందు వల్ల సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

మహారాజశ్రీ కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 122 / 2021
O.S.No.159 / 2014
పెనుమల్లి హరి కుమార్ రెడ్డి వగైరా - పిటిషనర్లు
Vs
సామంతుల వెంకు రెడ్డి (Died) వగైరా - రెస్పాండెంట్లు
సాక్షిస్
R4. సామంతుల సుష్మ,
భర్త డాక్టర్ ఫణీష్ కుమార్ పల్వాది
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరున పిటిషనర్లు Under Order 22 Rule 4 పిటిషను దాఖలు చేయగా కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తే10-08-2022దికి వాయిదా వేసియున్నారు. అదినం ఉదయం 10.30 నిఃలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన కోర్టుకు హాజరై మీకేమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనేది లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
పి.సునీల్ కుమార్,
పిటిషనర్ల తరపున న్యాయవాది,
కోవూరు, నెల్లూరు జిల్లా, ఎ.పి.,
సెల్: 98853 20582

మహారాజశ్రీ కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 121 / 2021
O.S.No.159 / 2014
పెనుమల్లి హరి కుమార్ రెడ్డి వగైరా - పిటిషనర్లు
Vs
సామంతుల వెంకు రెడ్డి (Died) వగైరా - రెస్పాండెంట్లు
సాక్షిస్
R4. సామంతుల సుష్మ,
భర్త డాక్టర్ ఫణీష్ కుమార్ పల్వాది
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరున పిటిషనర్లు Under Order 22 Rule 9 పిటిషను దాఖలు చేయగా కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తే10-08-2022దికి వాయిదా వేసియున్నారు. అదినం ఉదయం 10.30 నిఃలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన కోర్టుకు హాజరై మీకేమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనేది లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
పి.సునీల్ కుమార్,
పిటిషనర్ల తరపున న్యాయవాది,
కోవూరు, నెల్లూరు జిల్లా, ఎ.పి.,
సెల్: 98853 20582

IN THE COURT OF THE HON'BLE MACT CUM XI ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P.No. 1922 Of 2021
Between:
U. Venkatesh and another ....Petitioner
AND
CVSR College of Engineering MS ....Respondents
To
R3
Nimmaturi Ravinder S/o. Rajaiah R/o. Venkatasai Nagar, Choudariguda (V), Ghatkesar (M), Medchal District. N/o. H.No.14-124, Ganga Nagar, Godawari Khani, Ramagundam (M), Peddapalli District.
Whereas the above named Petitioner filed the above O.P. for Compensation U/s. 166 MV ACT against you and another and the matter is posted for appearance and counter, If any. Hence you are hereby Repuired to appear before this Hon'ble Court on **29-07-2022** at **10-30** a.m. either in person or throughan Advocate, duly instructed by you, falling which the matter will be decided on merits, by setting you exparte.
(BY ORDER OF THE COURT)
M/s. D. RAVI KUMAR,
Advocate
Bhavani Nilayam, IIIrd Floor, Flot No.302, Plot No.01, H.No.17-1-382/N/1, Nagarjuna Nagar Colony, Nagarjuna Sagar Road, Opp.Focus Hospital, Champapet, Hyderabad-500 079.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 462/ 2014
1. Shaik Sabjan, son of Khasim Sab, aged 65 years, Coolie, and 06 others, all are residing at Door No.2/957, Nagarajupet, kadapa City. (Plaintiff No.1 to 6 are represented by their General Power of Attorney holder Plaintiff No.7 S.Masthan). ...Plaintiffs
Vs
1. Smt. B.Naga Subbamma and 11 others
D.9) Nanga Subba Reddy, son of N.Nadipi Reddy, aged about 65 years, Hindu, resident of Door No.12/124, Flat No.401, Vijetha Srinivasa Paradise, P&T Colony, Dilsukh Nagar, Hyderabad City.
D.10) Mullangi Gopala Krishna Murthy, son of late M.Krishnaiah Setty, aged about 62 years, Hindu, residing at Door No.20/1018, Cooperative Colony, Kadapa City. ...Defendants No.9 to 10
నోటీసు
పైన తెలిపిన వాది మీ పై మహారాజశ్రీ కడప అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పైన తెలిపిన దావాను దాఖలు చేసియున్నారు. అట్టి దావా నందు మీరు కోర్టు నుండి పంపిన నోటీసులు తీసుకోనందున, కోర్టు ఉత్తర్వు ప్రకారము పత్రిక ముఖముగా మీకు నోటీసును పంపుచున్నాము. సదరు కేసు 27.07.2022 తేదీకి వాయిదా వేసి ఉన్నారు, కావున మీకు ఎవరికైన, ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం.,10.30 నిమిషములకు ప్రత్యక్షముగాకానీ, లాయర్ గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 27.07.2022.
//By Order of the Hon'ble Court//
D. REDDAIAH, S.BALAJI, N.GURUNATH,
Advocates, Kadapa City.
Cell: 9848270157.

విద్యామంత్రి కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

- పోలీసుల అత్యుత్సాహం - విద్యార్థి సంఘాల నేతల అరెస్టు
- సమస్యలు పరిష్కారయ్యేంత వరకూ ఉద్యమం : నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం తలపెట్టిన బడులు, జూనియర్ కాలేజీల బంద్ సందర్భంగా విద్యాశాఖ మంత్రి కార్యాలయ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఉదయం నుంచే పోలీసులు భారీగా మోహరించారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు విద్యార్థి సంఘాల నాయకులు యత్నించారు. ఈ సమయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలపనివ్వకుండా, నినాదాలివ్వనీయకుండా దొరికిన వారిని దొరికినట్టుగానే ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు. కనీసం మీడియా ప్రతినిధులతోనూ మాట్లాడనివ్వకుండా వారిని అరెస్టు చేశారు. ఈ సమయంలో పోలీసు అధికారులకు, విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అందర్నీ అరెస్టు చేసి హైదరాబాద్ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

విద్యారంగ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు బడులు, జూనియర్ కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద విద్యామంత్రి కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, ఎన్ అశోక్‌స్టాలిన్, ఎస్ నాగేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు టి.నాగరాజు (ఎస్ఎఫ్ఐ), ఆర్.శివరామకృష్ణ (ఎఐఎస్ఎఫ్), ఎం.పరుశురాం (పిడిఎస్‌యు), ఆర్.గంగాధర్ (ఏఐడీఎస్‌వో), గడ్డం శ్యామ్ (పీడీఎస్‌యూ), వంశీధర్‌రెడ్డి (ఏఐఎస్‌బీ), గడ్డం నాగార్జున (ఏఐఎఫ్‌డీఎస్) మాట్లడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కెజిబివిల్లో పాఠ్యపుస్తకాలు లేవనీ, ఇంగ్లీషు, ఉర్దూ మాధ్యమంలో పూర్తి స్థాయిలో పుస్తకాలు రాలేదని చెప్పారు. పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా బోధిస్తారనీ, విద్యార్థులు ఎలా చదవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూనిఫారాల్లేకుండా పంద్రాగస్టుకు పాత బట్టలతో జెండా వందనం చేయాల్సిన దుస్థితి బంగారు తెలంగాణలో వచ్చిందన్నారు. పాఠశాలల్లో కనీసం పాఠాలు భోధించేందుకు సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని విమర్శించారు. ఉపాధ్యాయుల ఖాళీలుంటే చదువులు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు. స్వచ్ఛ కార్మికులను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు.

నిరంతరం విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతున్నా కనీసం విద్యాశాఖ మంత్రి, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.377.28 కోట్లు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలంటూ కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రవి, అశోక్‌రెడ్డి, లెనిన్, అనూష, రమేష్, నాగేందర్, సునీల్ (ఎస్ఎఫ్ఐ), రియాజ్, నాగరాజు (పీడీఎస్‌యూ), శ్రీమాన్ (ఏఐఎస్ఎఫ్.), సృజన్, నితీష్, ప్రతిభ, నాగరాజు, జాని (ఏఐడీఎస్‌వో), ఎస్ అనిల్, ప్రవీణ్, అశ్విని, నందిని, జ్యోతి (పీడీఎస్‌యూ), రోహిత్‌రెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్, కనకయ్య (ఏఐఎస్‌బీ), భానుప్రకాశ్, ప్రసాద్, నాగరాజు, కిరణ్, అర్జున్ (ఏఐఎఫ్‌డీఎస్) తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై పోలీసుల దురుసు ప్రవర్తన

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు సందర్భంగా 10 టీవీ రిపోర్టర్ రాధికపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. లైవ్‌లో మాట్లాడుతుండగానే ఆమెను అక్కడి నుంచి ఈడ్చి పక్కకు తోసేశారు. 'నా చేతిలో మీడియా లోగో కనిపిస్తున్నా ఎందుకు తోసేస్తున్నారు. మీ విధులకు ఆటంకం కలిగిస్తే పక్కకు జరగాలని చెప్పాలి. అంతేకానీ నా మీద చెయ్యి వేసి తోసేసే అధికారం ఎవరిచ్చారంటూ' ఆమె పోలీసులను నిలదీశారు. ఇది గమనించిన అక్కడి ఎసిపి, సీఐలు పొరపాటున జరిగిందనీ, క్షమాపణ చెప్తున్నామని అనడంతో పరిస్థితి సద్దుమణిగింది. 10 టీవీ రిపోర్టర్ రాధికపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఆ కానిస్టేబుల్ ప్రవర్తనపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పలు చోట్ల విద్యార్థి నాయకుల అరెస్ట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైంది. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు నియంత్రించాలని, విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలను మూసివేయించి బంద్ నిర్వహించారు. పలు జిల్లాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో మహిళా జూనియర్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరెట్ లోపలికి చొచ్చుకుపోయేందుకు విద్యార్థి నాయకులు ప్రయత్నంచగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రయివేటు, జూనియర్, డిగ్రీ కళాశాలలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియకుల శ్రీకాంత్‌వర్మ, పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో ర్యాలీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలో బంద్ విజయవంతమైంది.

వరద ప్రాంతాల్లో తక్షణమే తాగునీటి సరఫరా

- సిఎంఒ కార్యదర్శి స్మితా సభర్వాల్

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి, మిషన్ భగీరథ కార్యదర్శి స్మితా సభర్వాల్ ఆదేశించారు. డబుల్ క్లోరినేషన్‌తోపాటు నీటి నాణ్యత పరీక్షల శాంపిల్ సైజ్‌ను పెంచాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరాఫరా స్థితిపై చీఫ్ ఇంజినీర్లు, అన్ని జిల్లాల ఎస్ఇలు, ఇఇలు, డిఇఇలతో ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో స్మితా సభర్వాల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలు, వాతావరణ మార్పులతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందనీ, స్వచ్ఛత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఇంజినీర్లకు సూచించారు. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నీటి శుద్ధి కేంద్రాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. ఇక గ్రామాల్లో ఉన్న ఒహెచ్ఎస్ఆర్‌ల దగ్గర నీరు నిల్వ ఉండకుండా చూడాలని స్పష్టం చేశారు. దీంతోపాటు ఇండ్లలో ఉన్న నల్లా కనెక్షన్ల దగ్గర కూడా నీళ్లు నిల్వ లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకునేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో తాగునీటి సేకరణ, నిల్వకు ఉపయోగించే ప్లాస్టిక్ పైపులు, డ్రమ్ములను కూడా క్లీన్‌గా ఉంచుకునేలా గ్రామస్తులకు చైతన్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా నీటి సంబంధిత వ్యాధులు ప్రబలకుండా సురక్షిత తాగునీటి సరాఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజినీర్లు వినోభాదేవి, శ్రీనివాస్, మధుబాబుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో 'కూ' ఒప్పందం

- హైదరాబాద్‌లో కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్ : సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'కూ' హైదరాబాద్‌లో డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నగరం ఒక ఐటి హబ్‌గా ఉండటం, బలమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థతోపాటు ప్రతిభను కలిగి ఉన్న ఈ నగరంలో తమ ఉనికిని గణనీయమైన రీతిలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్నామని 'కూ' తెలిపింది. ఒప్పంద కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రభావాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సోషల్ మీడియా ఒక ముఖ్యమైన యంత్రాంగమమన్నారు. 'కూ' సిఇఒ అప్రమేయ రాధాకృష్ణ మాట్లాడుతూ భిన్న భాషలు కలిగిన దేశంలో స్థానిక భాషా ఆధారిత సోషల్ మీడియా ఈ సమయంలో అవసరమని తెలిపారు.

కవి వేణుకు దాశరథి కృష్ణమాచార్య అవార్డు

ప్రజాశక్తి - కల్చరల్

దాశరథి కృష్ణమాచార్య అవార్డు-2022కిగానూ ప్రముఖ కవి, డాక్టర్ వేణు సంకోజుకు ఇవ్వనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ అవార్డు కింద హైదరాబాద్‌లో శుక్రవారం కృష్ణమాచార్య జయంతి కార్యక్రమంలో వేణుకు రూ.1,01,116 నగదు పారితోషికంతోపాటు జ్ఞాపికను అందజేసి సంత్కరించనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపింది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని నినదించిన నాటి తరం తెలంగాణ కవి, దాశరథి కృష్ణమాచార్య గౌరవార్థంగా ప్రతి ఏటా ఆయన జయంతి సందర్భంగా కవులు, రచయితలు, సాహితీవేత్తలను గుర్తించి వారిలో ఒకరికి ఆయన పేరిట ప్రతిష్టాత్మక సాహితీ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విషయం విదితమే.

ఆర్డిఎస్ కుడి కాల్వ పనులు పరిశీలించండి

- కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డిఎస్) కుడి కాల్వ పనులపై కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఫిర్యాదు చేసింది. ఆర్డీఎస్ కుడి కాల్వ పనుల పరిశీలన కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని పంపాలని తెలంగాణ కృష్ణా బోర్డును కోరింది. ఈ మేరకు కెఆర్ఎంబి చైర్మన్‌కు తెలంగాణ ఇఎన్‌సి మురళీధర్ లేఖ రాశారు. కృష్ణా ట్రిబ్యునల్ తీర్పునకు, ఎపి పునర్విభజన విభజన చట్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు.

గవర్నర్ వరద రాజకీయం

- రోడ్ల మర్మత్తులకు రూ.12 కోట్లు మంజూరు
- టిఎస్ఆర్‌టిసి చైర్మన్ శ్రీనివాస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర గవర్నర్ వరద రాజకీయాలను మానుకోవాలని టిఎస్ ఆర్‌టిసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ హితవు పలికారు. వరదల నేపథ్యంలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయడమేకాదనీ, కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత కూడా తీసుకోవాలని గవర్నర్‌కు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు వరదల నేపథ్యంలో ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేననీ, వారిని ఎలా ఎదుకోవాలనే విషయాన్ని వదిలేసిన బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ గాలి కబుర్లు చెబుతున్నారన్నారు. అనవసర వరద, బురద రాజకీయ విమర్శలే తప్ప ప్రజల అభివృద్ధి, సంక్షేమం బిజెపికి పట్టడం లేదని వ్యాఖ్యానించారు. భద్రాచలం వరద బాధితులకు ప్రధాని మోడీ ఇంతవరకు ఒక్కపైసా మంజూరు చేయలేదని గుర్తు చేశారు.

కేంద్రం, ప్రభుత్వంలా కాకుండా రాజకీయ పార్టీ మాదిరిగానే వ్యవహరిస్తున్నదని వ్యాఖ్యానించారు. సిఎం కెసిఆర్ 2014 నుంచి ఇప్పటిదాకా ఏన్నోమార్లు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కేటాయించాలని వినతి పత్రాలు ఇచ్చినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఉద్యమనేత కెసిఆర్‌కు తెలంగాణను అద్భుతమైనరీతిలో తిర్చిదిద్దుతున్నారని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తుల కోసం టీఎస్ఆర్డీసీ నుంచి రూ.12 కోట్లను మంజూరు చేశామని వివరించారు. విమర్శలు చేస్తున్న బిజెపి నేతలు, ఢిల్లీ నుంచి నిధులు తేవడంలో ఎందుకు విఫలమవ్రుతున్నారని ప్రశ్నించారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటున్న మోడీ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేసీఆర్ సర్కారు చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలిపారు.

పోలవరంతో లక్ష ఎకరాలు మునక

- స్పెషల్ సిఎస్ రజత్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో లక్ష ఎకరాల భూమితోపాటు భద్రాచలం, పర్ణశాల సైతం మునిగిపోతాయని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలపై ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. ఎస్సారెస్పీ, కడెం, కాళేశ్వరం ప్రాజెక్టులు, భద్రాచలంకు వాటిల్లిన ముప్పు, భద్రతా అంశాలపై రజత్ కుమార్ ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ.. కడెం ప్రాజెక్టుకు ఇటీవలే మరమ్మతులు చేయడం మూలంగా ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. గడిచిన 100 ఏండ్లలో ఎప్పుడూ లేని విధంగా కడెం ప్రాజెక్టు ఎగువన భారీ వర్షం కురిసిందని తెలిపారు. వరదలు, వర్షాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా లేదనడం సరైంది కాదన్నారు. వరద నష్టం అంచనాలపై జరుగుతున్న ప్రచారం నిరాధారమని అని స్పష్టం చేశారు. సీడబ్ల్యూసీతోపాటు 18 విభాగాల అనుమతి తర్వాతనే ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందని గుర్తు చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ విషయంలో అధ్యయనం చేసేందుకు కేంద్రానికి లేఖలు రాశామనీ, బ్యాక్‌వాటర్ నష్టం, ఇతరత్రా అంశాలపై కేంద్రం ఇప్పటికీ స్పందించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వరదలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు సుమారు రూ. 20 నుంచి 25 కోట్ల నష్టం జరిగిందన్నారు. ఒప్పందంలో భాగంగా ఆ నష్టాన్ని నిర్వహణా సంస్థలే భరించాల్సి ఉంటుందన్నారు. 45 రోజుల్లో మరమ్మత్తుకు గురైన కాళేశ్వరం పంప్ హౌస్‌ల పనులు పూర్తవుతాయని తెలిపారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తారా.. మేమే పంచాలా..?

- ఎర్రజెండా అండతోనే పేదలకు ఇళ్ల స్థలాలు
- తెలంగాణ వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

భూ సదస్సులో మాట్లాడుతున్న నాగయ్య

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

'ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు వాటిని పంపిణీ చేసి పట్టాలివ్వాలని, లేకపోతే తామే వాటిని పంచుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి నాగయ్య, ఆర్. వెంకట్రాములు డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని కెఎన్ఆర్ గార్డెన్‌లో సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య అధ్యక్షతన భూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా పేద ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందు పేదలకు ఇండ్ల స్థలాలు, విద్య, వైద్యం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు గడుస్తున్నా పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా మభ్య పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు లక్షల ఇల్లు నిర్మిస్తున్నామని చెప్పి, అందులో లక్షా 80 వేల ఇండ్లు మాత్రమే పూర్తిచేసి 36వేల ఇళ్లను మాత్రమే పంపిణీ చేశారని ఆరోపించారు. కోనేరు రంగారావు కమిషన్ ప్రకారం కోటి 30 లక్షల ఎకరాల భూమి ఉందన్నారు.

సీలింగ్ యాక్ట్ ప్రకారం ఏడాదికి రెండు పంటలు పండితే 18 ఎకరాలు, ఒక పంట పండితే 27 ఎకరాల భూమి ఒక వ్యక్తికి ఉండాలని తెలిపారు. కానీ ఎంతోమంది భూస్వాముల దగ్గర వందల ఎకరాల భూమి మగ్గుతోందన్నారు.

ఇప్పటికే మూడు లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని, ఇంకా 10 లక్షల ఎకరాల భూమి పంచడానికి ఉన్నా ప్రభుత్వం పంచడం లేదని తెలిపారు. పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో 9 ఎకరాల 39 గుంటల భూమి ఉందని, భవాని హోటల్ వెనకాల శిఖం భూమి అన్యాక్రాంతం అయిందని, పరిగి పట్టణ కేంద్రంలో తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, నారాయణపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 143, 144, 145లో దాదాపు 32 ఎకరాల భూదాన్ భూమిని ఐరన్ ఫ్యాక్టరీ, భూ కబ్జాదారులు ఆక్రమించారని తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలోని 9 ఎకరాల భూమిని రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమి అంటే అందరికీ హక్కు ఉంటుందని, అందుకే ఈ భూ ఆక్రమణలపై పరిగి నుంచే భూ పోరాటం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కెఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సదస్సులో భూ సాధన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా ఎం.వెంకటయ్య, పది మంది కో-కన్వీనర్లు, 30 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

టెన్‌టివి రాధికపై పోలీసుల అనుచిత వైఖరి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు, టెన్ టీవీ రిపోర్టర్ రాధికపై పోలీసులు అనుచితంగా వ్యవహరించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, తెలంగాణ బ్రాడ్